సెలవులో..
జీహెచ్ఎంసీ కమిషనర్

సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ శుక్రవారం నుంచి 15 రోజుల పాటు సెలవుపై వెళ్లనున్నారు. వ్యక్తిగత పనుల్లో భాగంగా ఫారిన్ టూర్‌కు వెళ్లనున్నారు.

టీఐఎఫ్ఆర్‌లో
కెమికల్ పరిశోధనలు

సిటీబ్యూరో, జూన్ 6(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సెంటర్‌లో కెమికల్ పరిశోధనలకు ఆస్కారం ఇస్తున్నారు. పారిశ్రామిక అవసరాలకు విరివిగా వినియోగించే అరుదైన రసాయన సమ్మేళనాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో టీఐఎఫ్ఆర్‌లో రసాయన పరిశోధనలను ముమ్మరం చేయగా.. తాజాగా అతి సూక్ష్మ రసాయన పర మాణుల ప్రభావం రసాయనిక చర్యల్లో ఎలా ఉంటుందనే విష యాన్ని తెలుసుకునేందుకు పరిశోధ నలు చేస్తున్నారు.

నేటి నుంచి
ఇండియా ఆర్ట్ ఫెస్టివల్

సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : జూన్ 7 నుంచి 9 వరకు రేతిబౌలిలోని గుడి మల్కాపూర్ రోడ్డు మార్గంలో ఉన్న కింగ్స్ కొహినూర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ కొలువుదీరు తుందని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ
మంత్లీ బస్ పాస్ జారీ

సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని ప్రయాణికుల సౌక ర్యార్థం ఆర్టీసీ గురువారం గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ మంత్లీ బస్ పాస్ సేవలను ప్రారంభించింది. ఈ పాస్ ధర నెలకు రూ.1900 ఉంటుందని గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా, ఈ పాస్ ధర రూ.2530 ఉండగా రూ.630 తగ్గించామని వివరించారు. ఈ బస్సు పాస్‌తో గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లో సికింద్రాబాద్ – పటాన్‌చెరు, బాచు పల్లి–జేఎన్‌టీయూ మార్గాల్లోని బస్సుల్లో చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు.

బల్దియాలో బదిలీలకు రంగం సిద్ధం

శాఖల వారీగా సమూల ప్రక్షాళ నకు జాబితా రెడీ

ఒకే చోట మూడేళ్ల పైబడి, అవినీతి ఆరోపణలున్న వారికి స్థాన చలనం

ఎక్స్‌టెన్షన్‌పై కొనసాగుతున్న వారిపై వేటు పడే అవకాశం

బదిలీల లిస్టుపై చక్రం తిప్పతున్న అడ్మిన్‌లోని ఓ అధికారి?

అవినీతి అధికారుల పైరవీలు ఫలించేనా.?

సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : బల్దియాలో బదిలీలకు రంగం సిద్ధమైంది. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగియడంతో వివిధ విభాగా లలో కలిపి పెద్ద మొత్తంలో అధికారుల బదిలీలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ శాఖల వారీగా నివేదికలు తెప్పించుకున్నారు. ఒకే చోట మూడేళ్లకు పైబడిన వారందరినీ బదిలీ చేయాలని ఇప్పటికే సూత్రప్రా యంగా నిర్ణయించి, శాఖల వారీగా రిపోర్టులు సిద్ధం చేశారు. ఎస్ఎఫ్ఏ (శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్) నుంచి జూనియర్, సీనియర్ అసిస్టెంట్స్, ఏఎంసీలు, ఇంజి నీర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారుల వరకు బదిలీలు జరు గనున్నాయి. వీటితో పాటు పదవీ విమరణ పొంది ఎక్స్‌టెన్షన్‌పై బల్దియాలో కొనసాగుతున్న ముగ్గురి విషయంలోనూ కమిషనర్ నిర్ణయం తీసుకునే అవ కాశాలు కనబడుతుంది.

జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ సిబ్బంది మొత్తం కలిపి 26 నుంచి 28వేల మంది ఉంటారు. 18,500 శానిటే షన్ వర్కర్లు, 950 సూపర్ వైజర్లు, 500 నుంచి 800 మంది ఆపరేటర్లు, 500 మంది జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, 400 మంది సూపరింటెం డెంట్లు, సుమారు 100 మంది అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, 20 మంది జాయింట్ కమిషనర్లు, 20 మంది మెడికల్ ఆఫీసర్లు, 30 మంది డిప్యూటీ కమి షనర్లు ఉన్నారు. అయితే ఎక్కువగా బదిలీల్లో మూడే ళ్లకు పైబడి ఒకే చోట కొనసాగుతుండడం, అవినీతి ఆరోపణలు, వివాదాస్పద అధికారులకు స్థాన చలనం తప్పదనే చర్చ జోరందుకున్నది. ముఖ్యంగా ఇంజినీరింగ్, డిప్యూటీ కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి జీహెచ్ఎంసీ నుంచి ఇతర మున్సిపాలిటీలకు, అక్కడి నుంచి జీహెచ్ఎంసీకి మార్పులు, చేర్పులు జరుగుతాయని అధికారుల్లో చర్చ జరుగుతున్నది.

వారికి మళ్లీ మినహాయింపేనా?

జీహెచ్ఎంసీలో వైద్య ఆరోగ్యశాఖ నుంచి డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న ఏఎంఓహెచ్‌లను తిరిగి మాతృ సంస్థకు బదిలీ చేస్తారా? లేదా? అని చర్చ జరుగుతున్నది. కూకట్‌పల్లి జోన్‌లో ఓ ఏఎం ఓహెచ్ 10 ఏండ్ల పాటు కొనసాగుతుండడం ఒక కారణమైతే .. శేరిలింగంపల్లిలో ఓ ఏఎంఓహెచ్‌ను కమిషనర్ బదిలీ చేసినా కొద్ది రోజుల్లోనే తిరిగి అదే స్థానానికి రావడం.. వీరిపై అవినీతి ఆరోపణలు ఉన్నా.. యథేచ్ఛగా కొనసాగుతుండడం పట్ల చర్చ జరుగుతున్నది. అడ్మిన్ సెక్షన్‌లో ముఖ్య అధికారి 10 సంవత్సరాలుగా కొనసాగుతున్నాడు. ఈ అధి కారికి ప్రస్తుతం బదిలీ జాబితాలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ సదరు అధికారి మాత్రం డోంట్ కేర్ అంటూ బదిలీల జాబితాలో ఉండే వారితో పైరవీ లకు తెరలేపాడు. ప్రధాన కార్యాలయంలో తన చాంబర్ వద్ద ప్రస్తుతం పైరవీకారులతో ఆ ప్రాంగణం కళకళలాడుతుంది. బదిలీ కావాల్సిన అధికారే ఈ తరహా వ్యవహారం నడిపిస్తుండడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ అధికారి వ్యవ హార శైలితో క్లాస్-4 ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. స్పోర్ట్స్ విభాగంలో ఓ అధికారి స్వయంగా రూ.2కోట్ల మేర పనుల్లో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా తనకు సంబంధించిన ఏజె న్సీకే స్పోర్ట్స్ విభాగం పనులు తీసుకున్నారని, ఈ అధికారిపై ఎస్టేట్ విభాగానికి లీజు వ్యవహారంలో అక్రమాలు జరిగాయని కమిషనర్‌కు ఫిర్యాదులు చేశారు. కానీ ఈ అధికారి బదిలీ జరగకుండా పైరవీ చేస్తున్నట్లు టాక్ నడుస్తున్నది.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో గురువారం పలువురు ఎమ్మె ల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మేడ్చల్ ఎమ్మె ల్యే చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మె ల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఉన్నారు. - ఫుట్‌కేసర్, జూన్ 6

ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేయాలి

ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయం ఎదుట ధర్నా

చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా హామీ

ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

సుల్తాన్‌బజార్, జూన్ 6 : అనధికార కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో ఇంటర్ బోర్డు పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. గురువారం నాంపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయం ఎదుట అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా అనధికార కళాశాలల్లో అడ్మిషన్లు, తరగ తులు నిర్వహిస్తున్న అంశాలపై చేపట్టిన సర్వే నివేది కను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాకు అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరా బాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో వందలాది ఇంటర్ బోర్డు గుర్తింపు పొందని కళాశాలలు ఉన్నా యని, అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా మూడు జిల్లాల్లో 200కు పైగా జూనియర్ కళాశాలలు ఇంటర్ బోర్డుకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ కళాశాలల ఆగడాలను కట్టడిచేయాలని కోరారు. ఏఐ వైఎఫ్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదుపై సమగ్ర విచా రణ చేపడుతామని నిర్లక్ష్యం కనబర్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐ వైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు టి.సత్యప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, మాజిద్, శేఖర్, కళ్యాణ్, విజయ్, బాలు, మహేశ్, శ్రీకాంత్, జోసెఫ్, తదిత రులు పాల్గొన్నారు.

గో రక్షా చట్టాన్ని అమలు చేయాలి

సుల్తాన్‌బజార్, జూన్ 6 : రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో అక్రమంగా వధిం పబడుతున్న గోవులను కాపాడే విధంగా అధి కారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్వంత్ పటేల్, అఖిల భారతీయ గో సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ కోరారు. గురువారం సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. క్షేత్ర గో సేవ ప్రముఖ్ ఆకుతోట రామారావు, విశ్వ హిందూ పరిషత్ దక్షిణ భారత గో రక్షా ప్రముఖ్ టి.యాదగిరి రావు, ప్రాంత గోరక్ష ప్రముఖ్ వెంకన్న, జి.రమేశ్, మల్లేశ్ గౌడ్, కాసా శ్రీని వాస్, శ్రీకాంత్, శ్యామ్, శ్రీరామ్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన

నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ కమిషనర్ దేవసేన, డీఈవో రోషిణి, తదితరులు.

బేగంపేట్, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం ఉన్న అధ్యాపకులచే నాణ్యమైన విద్యా బోధన చేయిస్తున్నామని విద్యాశాఖ కమిషనర్ దేవసేన అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్య క్రమంలో భాగంగా గురువారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్ల గుట్ట ప్రభుత్వ పాఠశాలలో ఆర్జేడీ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధి కారిణి రోషిణితో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు తక్కువ అని, అనవసరంగా ఫీజుల రూపంలో డబ్బు పోగొట్టుకో కుండా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మూత్రశా లలు, మంచినీళ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శౌరిని అధికారులు అభినందించారు. డిప్యూటీ ఐవోఎస్ సుమన్, డిప్యూటీ ఈవో శ్రీధర్, హైస్కూల్ హెచ్ఎం స్వరూప పాల్గొన్నారు.

క్లబ్‌ఫుట్ సమస్యలతో చికిత్స పొందిన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న డాక్టర్ గురువారెడ్డి, తదితరులు.

సన్‌షైన్-కిమ్స్ ఆసుపత్రిలో వరల్డ్ క్లబ్‌ఫుట్ డే

క్లబ్‌ఫుట్ సమస్యలపై అవగాహన

బేగంపేట్, జూన్ 6: వరల్డ్ క్లబ్ ఫుట్‌డే సందర్భంగా బేగంపేట్‌లోని కిమ్స్-సన్‌షైన్ ఆసుపత్రిలో గురువారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ప్రముఖ పీడియా ట్రిక్ సర్జన్ డాక్టర్ విద్యాసాగర్ నేతృత్వంలో ఆసుపత్రిలో క్లబ్‌ఫుట్ సమస్యలతో బాధపడు తున్న చిన్నారులను పరీక్షించి చికిత్సను అందించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులకు చీఫ్ రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్, సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ కిమ్స్ సన్‌షైన్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ గురువారెడ్డి చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యా సాగర్ మాట్లాడుతూ క్లబ్‌ఫుట్ డే సంద ర్భంగా ప్రతి యేడాది అవగాహన కార్యక్ర మాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సమస్యలకు ఆధునిక శాస్త్ర చికిత్సలు అందు బాటులోకి వచ్చాయని అన్నారు. ప్రస్తుతం అందిస్తున్న చికిత్సల ద్వారా పిల్లలు సాధా రణ జీవితం గడపడంతో పాటు, క్రీడల్లో కూడా పాల్గొన వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై అపోహలను తొలగించండి

ప్రభుత్వానికి సెంటర్ ఫర్ బెటర్ ఇండియా రీసెర్చ్ ఫౌండేషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలం గాణ): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం సమాజంలో అనేక కులాల మధ్య వైరాన్ని, పూరించలేని అగాథాన్ని సృష్టించిందని, అదే వర్గీకరణకు ఆటంకాలను ఏర్పరుస్తున్నదని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభు త్వానిదేనని సెంటర్ ఫర్ బెటర్ ఇండియా రీసెర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ మామిడి నారా యణ డిమాండ్‌చేశారు. 'ఎస్సీ కులాల సంక్షేమ పథకాల వాటాలు- వాస్తవాలు' అనే అంశంపై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లా డారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనం విష యంలో ఎస్సీ ఉపకులాల మధ్య అనేక అపోహలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వమే నివృత్తి చేయాలని సూచించారు. సమావే శంలో డాక్టర్ మంచాల లింగస్వామి, ప్రొఫె సర్ పట్టా వెంకటేశ్వర్లు, మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్, మాల విద్యావంతుల వేదిక అధ్యక్షుడు డాక్టర్ నిమ్మ బాబురావు, అల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాహుల్, సమతా సైనిక్ దళ్ నాయకులు దుబ్బాక నవీన్, దళిత బహుజన ఫ్రంట్ పులి నవీన్‌తోపాటు 11 సంఘాల ప్రతిని ధులు పాల్గొన్నారు.

వాణిజ్య ప్రదర్శన షురూ

కంటోన్మెంట్, జూన్ 6 : సాంకేతిక పరిజ్ఞా నంతో అందుబాటులోకి వచ్చిన ఆధునిక యంత్రాల ద్వారా యువతకు జీవనోపాధిని కల్పించేందుకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. గురువారం బాలం రాయి క్లాసిక్ గార్డెన్‌లో గార్‌ఫాబ్ వాణిజ్య ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. రెండు రోజుల పాటు ప్రదర్శనలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వర్ధాన్ ఈవెంట్స్ సీఈఓ బీపీ.మిశ్రా, మేర, దర్జీ సంఘం నాయకులు నరసింహారావు, రమేశ్, శిరీష, ప్రతిమ, పాల్గొన్నారు.

దూర దృష్టితోనే పనిచేస్తున్నా

నిమ్స్‌ను అంతర్జాతీయ స్థాయి ఇనిస్టిట్యూట్‌గా చూడాలనేది నా కళ

- రోగుల సెల్‌ఫోన్‌లకే మెడికల్ రిపోర్ట్స్ వచ్చేలా చేశాం
- గతంతో పోల్చితే శస్త్రచికిత్సలు 30శాతం పెరిగాయి
- ఫ్యాకల్టీ ఖాళీలను భర్తీ చేసి, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాం
- నిరుపేదలకు కార్పొరేట్‌కు ధీటుగా వైద్యసేవలు అందిస్తున్నాం
- విభాగాల వారీగా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ల సంఖ్య పెంచాం

- అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు 45శాతంకు పెరిగాయి
- రూ.5.5కోట్లతో సిమ్యులేషన్ ల్యాబ్‌లో పరిశోధనలు జరుగుతున్నాయ్
- ఏడాదిలోపే 300వరకు రోబోటిక్ సర్జరీలు చేశాం
- 'నమస్తే తెలంగాణ'తో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : 'నిమ్స్ హాస్పి టల్ ఎయిమ్స్‌కు ధీటుగా సేవలు అందిస్తున్నది. కానీ అది సరి పోదు. రాబోయే రోజుల్లో విదేశాల్లోని రోగులకు కూడా మెరు గైన వైద్యం అందించేలా అంతర్జాతీయ స్థాయి ఇనిస్టిట్యూట్‌గా చూడాలనేది నా కళ. ఆ దూర దృష్టితోనే పనిచేస్తున్నాను' అని నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. నిమ్స్ డైరెక్టర్‌గా పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టి గురువారం నాటికి ఏడాది కాలం పూర్తవ్వడంతో ఆయన 'న మస్తే తెలంగాణ'తో మాట్లాడారు. నిమ్స్‌తో తనకు 33ఏళ్ల అను బంధం ఉన్నదని, 1990లో సీనియర్ రెసిడెంట్‌గా జనరల్ సర్జరీ విభాగంలో చేరాను. అప్పటినుంచి అంచెలంచెలుగా ఎదిగి 2012లో సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగాధిపతిగా పదోన్నతి పొంది, ఎన్నో అరుదైన శస్త్రచికిత్సలు చేశాను. 2023, జూన్ 6న నిమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత రోగులకు మెరు గైన వైద్యసేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం.

ఓపీలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశాం.

ఈఎండీ(అత్యవసర విభాగం)ని పునరుద్ధరించి, అత్యవ సర చికిత్స కోసం వచ్చే రోగులకు నిరీక్షణ లేకుండా చర్యలు తీసుకున్నాం. ఓపీ కౌంటర్లలో రోగులు గంటల తరబడి నిరీ క్షించే అవసరం లేకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ల సంఖ్య పెంచి, విభాగాల వారీగా రిజిస్ట్రేషన్ కౌంటర్లను ఏర్పాటు చేశాం. అంతే కాకుండా సీనియర్ సిటిజన్‌లు, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ, సింగరేణి కార్మికుల కోసం వేర్వేరుగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశాం. దవాఖానలోని అన్ని విభా గాలలో అత్యాధునిక వైద్యపరికరాలను సమకూర్చడంతో పాటు వైద్యపరీక్షలకు సంబంధించిన రిపోర్టులను డిజిటలైజే షన్ చేశాం. దీని వల్ల మెడికల్ రిపోర్ట్స్ రోగుల సెల్‌ఫోన్‌లకే వస్తున్నాయి. దీంతో రోగులు నివేధికల కోసం మళ్లీ కౌంటర్ల వద్ద క్యూలైన్‌లలో నిల్చునే అవసరం తప్పింది. దవాఖాన ఆవ రణలో ఒక బ్లాక్ నుంచి మరో బ్లాక్‌కు వెళ్లేందుకు రోగులు, వారి సహాయకుల కోసం ఉచిత బ్యాటరీ వాహనాలను అందు బాటులోకి తీసుకువచ్చాం.

యూకే వైద్య బృందం సహకారంతో..

దవాఖానలో గతంతో పోల్చితే శస్త్రచికిత్సలు 30శాతం పెరి గాయని, అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు సైతం 45శాతానికి పెంచాము. కొత్తగా అందుబాటులోకి వచ్చిన రోబోటిక్ సర్జ రీలు ఏడాది లోపే 300వరకు చేశామని, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు యూకే వైద్య బృందం సహకారంతో ప్రత్యేకంగా పిడియాట్రిక్ హార్ట్ సర్జరీ క్యాంప్‌ను నిర్వహిస్తున్నాం.

ఏడాది కాలంలో సంతృప్తికరమైన సేవలు

రోగులకు వైద్యసేవలు అందించడంతో పాటు వైద్య సిబ్బంది సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని, అందులో భాగంగా దీర్ఘకాలి కంగా పెండింగ్‌లో ఉన్న ఫ్యాకల్టీ ఖాళీలను భర్తీ చేయ డంతో పాటు, అర్హులైన వారి కి పదోన్నతులు కల్పించాం. నిమ్స్ ప్లస్ పేరుతో ప్రత్యేక మ్యాగజైన్‌ను ప్రారంభిం చాం. థియరీ పరీక్షలను డిజి టలైజేషన్ చేశాం. రూ.5.5 కోట్లతో సిమ్యులేషన్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి, పలు రకాల ఔషధాలపై క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడంతో పాటు పలు రకాల అధ్యయ నాలు, పరిశోధనలు సైతం నిమ్స్‌లో చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ బీరప్ప వివరించారు. ఏడాది కాలంలో సంతృప్తికర మైన సేవలు అందించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు చేపట్టి, ప్రభుత్వ సహకారంతో ముఖ్యంగా నిరుపేద రోగు లకు కార్పొరేట్‌కు ధీటుగా వైద్యసేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

కోలేటికి సర్వీస్ ఐకాన్ అవార్డు

దామోదర్‌గుప్తకు సర్వీస్ ఐకాన్ అవార్డును ప్రదానం చేస్తున్న శృతిలయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఆమని

రవీంద్రభారతి, మే 6 : తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త సర్వీస్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని ఆయనకు అవార్డును బహూకరించారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ కళాకారులకు సహాయ, సహకారాలు అందించేందుకు చివరి వరకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిం దని తెలిపారు. ఈ సందర్భంగా ఆమని మాట్లాడుతూ కోలేటి దామోదర్‌గుప్తకు కళాకారులంటే ఎంతో గౌరవం అన్నారు. కళాకా రులను ప్రోత్సహించడంలో కోలేటి ముందంజలో ఉంటారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కృష్ణ, కుసుమ బోగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నాణ్యత లోపించవద్దు

సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, జూన్ 6 (నమస్తే తెలంగాణ): అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత లోపించకుండా ఉండేలా అధికారులు పర్యవేక్షించా లని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధి కారులను ఆదేశించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపుహాల్‌లో గురువారం అమ్మ అదర్శ పాఠశాల పనులు, స్కూల్ యూనిఫాం తయారీ తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ గౌతమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ అదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా 286 స్కూల్స్‌లో చేపట్టిన తాగునీరు, టాయి లెట్స్ తదిరత పనులను వేగవంతంగా పూర్తి చేయాల న్నారు. పనులు చేపట్టక ముందు.. పనులు చేపట్టిన తర్వాత ఫొటోలు పంపాలన్నారు.

ప్రారంభానికి ముందే యూనిఫాంలు అందించాలి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థు లకు యూనిఫాంలను పాఠశాలల ప్రారంభానికి ముందే అందించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. స్కూల్ యూనిఫాం కుట్టు బాధ్యత స్వయం సహాయ సంఘాలకు అప్పగించినట్లు పేర్కొ న్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అభి షేక్ అగ్గస్త, డీఆర్డీఓ సాంబశివరావు, డీఈవో విజ యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మీ బిడ్డలకే దుస్తులు కుడుతున్నట్టుగా భావించాలే

స్వయం సహాయక బృందాలకు కలెక్టర్ అనుదీప్ సూచన

స్వయం సహాయక బృందాలతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : మీ బిడ్డల దుస్తులు మన్నికగా ఉండాలని ఎంత శ్రద్ధతో కుడుతారో అంతే శ్రద్ధతో స్కూల్ పిల్లల దుస్తులు కుట్టాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్వయం సహా యక బృందాలకు సూచించారు. రాంనగర్ మేడిబాయి బస్తీలోని శ్రీ బాలాజి, మహమ్మదీయ, శ్రీలక్ష్మి, శ్రీ వినాయక, మల్లికార్జున స్వయం సహాయక బృందాల దుస్తుల కుట్టు మిషన్ కేంద్రాలను ఆయన సందర్శించారు. మన్నికగా ఉంటే వచ్చే ఏడాది ఆర్డర్ కూడా స్వయం సహాయక బృందానికి ఇస్తామని చెప్పారు. మహిళల ఆర్థికా భివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ యూసీడీ జాయింట్ కమిషనర్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్ రావు, సిబ్బంది మధు, ఉస్మాన్, మంజూల తదితర